

మంచినీటికి ఇక్కట్లు...

3 లో




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 24 | జూన్ | 2023 | పేజీలు : 10


# తొలకరి పలకరింపు

- జిల్లాపై రుతుపవనాల ప్రభావం
- రైతుల మోముల్లో చిరునవ్వులు
- ముమ్మరం కానున్న వ్యవసాయ పనులు
- 26 నుండి రైతుబంధు నిధులు విడుదల
- సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ యంత్రాంగం
- ఎరువులు, విత్తనాలు రెడీ

**ఖమ్మం, జూన్ 23(మనం బ్యూరో) :** తొలకరి పలుకరించింది. రుతుపవనాల ప్రభావం మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం మోస్తరు నుండి శుక్రవారం పలు చోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో రైతుల మోముల్లో చిరునవ్వులు చిగురించాయి.. నిన్నమొన్నటి వరకు ఉక్కపోతలు, అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిన ప్రజలు చిరు జల్లులతో ఉపశమనం పొందారు. వర్షం రాకతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను సిద్ధం చేసింది. దీంతో పాటు ఈ నెల 26 నుండి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమచేయనుంది. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి.





## అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపం

### కుమార్తెతో సహ దంపతుల ఆత్మహత్య

**ఖమ్మం, జూన్ 22(మనం బ్యూరో) :** అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన దంపతులు తమ కుమార్తెతో సహ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కొత్తకారాయిగూడేనికి చెందిన పోట్రు కృష్ణయ్య(40), సుహాసిని(35)లకు అమృత(19) అనే కుమార్తె ఉంది. సుహాసినికి నెలన్నర క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో గర్భసంచికి శస్త్రచికిత్స చేశారు. అప్పుడు నమూనాలను పంపగా గురువారం క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది. తిరువూరు వైద్యులను సంప్రదించగా కీమో థెరపీకి హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యకు తీవ్ర మనస్తాపం చెందిన ముగ్గురు తిరువూరి నుండి వచ్చేటప్పుడు స్టూళ్లను, తాడును కొనుక్కోని వచ్చి స్వగ్రామంలోని తమ మామిడితోటకు చేరుకున్నారు. గురువారం రాత్రి అక్కడే మామిడిచెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం చేరవేశారు. ఘటనా స్థలాన్ని సిఐ హనుక్, ఎస్ఐ సూరజ్ సందర్శించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఏన్కూరు లిఫ్టుకు మహర్దశ

- లిఫ్ట్ గురించి కేసీఆర్‌కు ఎంపీ నామ లేఖ
- లిఫ్ట్ అదనపు సామర్థ్యం పెంపు - తాగు, సాగు నీటి కష్టాలకు చెక్
- ఎంపీ నామ కు రైతుల కృతజ్ఞతలు

**ఖమ్మం, జూన్ 23(మనం బ్యూరో) :** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగే శ్వరరావు ప్రత్యేక చొరవ, అవిరళ కృషితో ఏన్కూరు ఎత్తిపోతల పథకానికి మహర్దశ పట్టబోతోంది. దీంతో ఆయకట్టు రైతాంగం, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఎప్పుడో 1999లో నిర్మించిన ఈ పాత ఎత్తిపోతల పథకాన్ని తిరిగి అదనపు సామర్థ్యంతో పునరుద్ధరించి, రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకు వచ్చి, 300 ఎకరాలకు అదనంగా సాగునీటి వసతిని కల్పించేందుకు ఎంపీ నామ తాజాగా ముఖ్య మంత్రి కేసీఆర్ ను కలసి, పథకం గురించి వివరించారు. ఈ విషయమై ఒక లేఖ కూడా అందజేయగా సీఎం సాను కులంగా స్పందించి, స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది. దీంతో ఏన్కూరు మండల రైతాంగం, ముఖ్యంగా ఎత్తి పోతల పథకం పరిధిలోని ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వ్యవ సాయ, తాగు నీటి అవసరాల కోసం ఏన్కూరు సమీపంలోని ఎన్ఎస్పీ కాలువపై 1999లో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. అయితే గార్లఒడ్డు , ఏన్కూరు గ్రామాల సమీపంలోని ఏన్కూరు ఎన్ఎస్పి ప్రధాన కాలువ సుమారు 80 అడుగుల లోతుతో డీప్ కట్లో నడుస్తోంది. దీంతో పై గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో గార్లఒడ్డు(ఎం)లోని బోరు బావులు, ఎర్రచెరువు తరచుగా ఎండిపోతున్నాయని నామ సీఎం కేసీఆర్ దృషికి తీసికెళ్లారు. ఈ పరిస్థితి కారణంగా సమీప గ్రామాలకు తాగునీరు కూడా సరిపడా దొరకక ఇబ్బంది పడుతున్నారని సీఎం కు వివరించారు. రైతులు కూడా తమ భూములను సాగు చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. ఎన్ఎస్పి ప్రధాన కాలువపై ప్రస్తుతం ఉన్న లిఫ్ట్ స్కీమ్ సుమారు 1000 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించడానికి 1999లో ప్రారంభించబడిందని, పంపుసెట్లు, ప్యానెల్ టి మరమ్మతులు, పైపులైన్ లీకేజీల కారణంగా పథకం పాక్షికంగా నడుస్తోందని నామ సీఎం కు వివరించారు. లిఫ్ట్‌కు అదనపు సామర్థ్యం కల్పించడం ద్వారా అదనంగా 300 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడంతో పాటు మార్గంలోని ఎర్రచెరువు అభివృద్ధితో పాటు ఏన్కూరు, గార్లఒడ్డు తదితర గ్రామాలకు తాగు, సాగు నీటిని అందించేందుకు అవకాశం ఉంటుందని నామ సీఎం కు వివరించారు. పాత లిఫ్ట్ స్కీమును అదనపు సామర్థ్యంతో పునరుద్ధ రించాలని ఇటీవల తెలంగాణా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, రైతులు పలుమార్లు ఎంపీ నామను కలసి, అభ్యర్థించారు. తాజాగా నామ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కూడా మాట్లాడిన ఫలితంగా లిఫ్ట్ పునరుద్ధరణ, అదనపు సామర్థ్యం కోసం రూ.2.40 కోట్లతో ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, కొత్త ఆయకట్టు ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ నిర్విరామంగా కేసీఆర్ చేస్తున్న కృషిని అభినందిస్తు న్నామని నామ పేర్కొన్నారు.అలాగే మిషన్ భగీరథ కింద అన్ని గృహాలకు తాగునీటి సరఫరాను సులభతరం చేసి, పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నానని సీఎం కేసీఆర్ కు అందజేసిన లేఖలో ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన సండ్ర



**సత్తుపల్లి, జూన్ 23(మనం న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని సత్తుపల్లి శాసనసభ్యులు వెంకట వీరయ్య సచివాలయంలో శుక్రవారం ఉదయం కలుసుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖలో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రికి తెలిపి, రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా ప్రచురించిన నియోజకవర్గ గ్రామాల్లోని పల్లె ప్రగతి ప్రగతి నివేదికను వారికి అందజేశారు....

## భట్టి పాదయాత్రలో మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి



**ఖమ్మం రూరల్, జూన్ 23(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండల నాయకులు సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో శుక్రవారం పాల్గొన్నారు. గోళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డితో మాటామంతి వినిపించారు. పల్లెలు, తండాలను పూర్వ వైభవం తేవలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగాలి అన్నారు.. రైతులు, కల్లుగీత కార్మికులు.. మత్స్యకారులు, గొర్రెల కాపర్లు, చిరు వ్యాపారస్తులు, చేనేత కార్మికులు, మహిళలు, వృద్ధులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావాలన్నారు. వారి సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెబుతూ మార్పు లక్ష్యంగా.. తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు చూడాలంటూ ప్రచారం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గోళ్లపాడు మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి కిసాన్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ ఉపసర్పంచ్ గార్ల శేఖర్ సింగిరెడ్డి రాంరెడ్డి ఉన్నారు..

## పొంగులేటి శ్రేణులు సమావేశం



**ఖమ్మం రూరల్ జూన్ 23(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలో రాంలీల ఫంక్షన్ హాల్ నందు పొంగులేటి శ్రేణులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మద్దినేని స్వర్ణకుమారి చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదినేని స్వర్ణకుమారి మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ లో జూన్ 2 చేరిక జరిగే బహిరంగ సభకి జన సమీకరణ అత్యధికంగా తరలిరావాలని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మీర్ అశోక్ నాయక్ మద్ది కిషోర్ రెడ్డి, ముత్తగూడెం సర్పంచ్ గోనే భూజంగారెడ్డి సుదగాని ఉపేందర్ ఏనుగు వెంకట్ రెడ్డి తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంపేట ఉపేందర్ కృష్ణ గౌడ్ ఉద్యమకారుడు చారీ పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## రూరల్‌లో పలు కుటుంబాలను పరామర్శించిన రాంరెడ్డి చరణ్ రెడ్డి, గోపాల్ రెడ్డి



**ఖమ్మం రూరల్, జూన్ 23(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామ కాంగ్రెస్ నాయకుడు బానోత్ బాష్యా ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబానిన్ని కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదే గ్రామంలో దివ్యాంగులు, పేద పిల్లలను వాళ్లకి పరామర్శించి వాళ్లకి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషోర్. భూక్య పూర్ చంద్. ఎర్రబోలు శ్రీను వెంకటనారాయణ బానోత్ రవీందర్ బోడ వెంకన్న. కిరణ్. భూక్యా సురేష్ నాయక్ భూక్య సురేష్ నాయక్. బానోత్ హరిప్రసాద్ ధరావత్ మోహన్. ధరావత్ తరుణ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణిలో స్వచ్ఛతా పక్షోత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మనంప్రతినిధి) :** సింగరేణి యాజమాన్యం ఈ నెల 16 నుండి 30 వరకు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం యస్ అండ్ పిసి కార్యాలయ ఆవరణలో యస్ అండచ పిసి సెక్యూరిటీ సిబ్బంది మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి హనుమంతరావు, చీఫ్ సెక్యూరిటీ అధికారి సి హెచ్ శశిధర్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి హనుమంతరావు మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడం వలననే మనమందరం ఆరోగ్యముగా ఉండగలమని , కరోనా వ్యాధి పరిశుభ్రతను పాటించక పోవడం వలననే ప్రబలిందని , భౌతిక దూరం పాటిస్తూ , మన పరిసరాలను , మనలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలననే కరోనావ్యాధిని అరికట్టడం జరిగిందని , మనం మన ఇంటిని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ , మన తోటి వారిని కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని , అలాగే మన నిత్య జీవితంలో వారానికి రెండు గంటలు , సంవత్సరానికి 100 గంటలు స్వచ్ఛతా కార్యక్రమానికై కేటాయిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జె వేణుమాధవ్ , ఎస్వో టూ చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ ,యం డి జాకీర్ హుస్సేన్ , సీనియర్ సెక్యూరిటీ అధికారి, ఇన్ స్పెక్టర్లు , జమేదార్లు , యస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తున్నాం..

**– గ్రామాలను సర్వాంగ సుందరంగా మారుస్తాం – ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తాం**

**– నాలుగేళ్లలో మారిన పల్లెల రూపు రేఖలు – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



**మరిపెడ, జూన్ 23(మనం న్యూస్):** నాలుగేళ్లుగా అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తూ వచ్చామని, గ్రామాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి దేశానికే రోల్ మోడల్ గా మారుస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఇటుకలగడ్డ తండా, వెంకటియ తండా, ఆనెపురం, స్టేజీ తండా తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకు స్థాపనలు చేశారు. ఆయా తండాల్లో ఎమ్మెల్యేకు గిరిజను ఘనస్వాగతం పలికారు. అనంతరం వారి సమస్యలు తెలుసుకుని వారికి కావాలసిన సదుపాయలా కల్పిస్తామన్నారు. నిరుపేదలకు డబుల్ ఇల్లు, ఆయా తండాల్లో, గ్రామాల్లో అంతర్గత రోడ్లు నిర్మిస్తామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, బీఆర్ఎస్ నాలుగేళ్లుగా ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఇంతలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. రైతు మొదలకుని స్వయం ఉపాధి పొందుతున్న మహిళల వరకు అందరికి ప్రొత్సాహం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. నియోజవకర్గంలో ఏ ఒక్క తండాకు రోడ్డు లేకుండా లేదని, ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు మారుమూల ప్రాంతాలకు సైతం రవాణ సదుపాయం, రోడ్లు వేయించానన్నారు. తాగునీరు, సాగు నీటి ఎద్దడి లేకుండా నాలుగేళ్లలో విశేష కృషి చేశాన్నన్నారు. పల్లెల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లెదవాఖానాలు, ఇంటింటికి నీరు, ఇలా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అన్ని అందించానన్నారు. ఇక అనారోగ్య సమయంలో ఆర్థిక పరిస్థితి సన్నగిల్లిన వారికి సీఎంఆర్ఎఫ్ నేరుగా వారి ఖాతలో వేల మందికి జమచేశానన్నారు. నాడు ఆస్పత్రికి వెళ్తే డబ్బులు కట్టె పరిస్థితి లేక అప్పు పుట్టక ఇబ్బంది పడేవారని, నేడు సీఎంఆర్ఎఫ్ పుణ్యానా నిరుపేదలకు ఆ బాధలు తప్పాయన్నారు. అదే విధంగా పేదింటి ఆడపిల్లకు రూ.1లక్ష అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, పేద తండ్రికి చేదోడు వాదోడుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తోందన్నారు. గడగడపకు నేరుగా మద్య దళారీలు లేకుండా సంక్షేమం అందించానని, ప్రజలకు మరిన్ని వసతులు కల్పిస్తామన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలతో పల్లెల రూపు రేఖలు మారాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్ లు వీరన్న, భీమానాయక్, సూర, బీఆర్ఎస్ నాయకులు గంధసిరి కృష్ణా, తదితరలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న తాటి

**దమ్మపేట, జూన్ 22 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో సోయం వెంకటేశ్వర్లు గారి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధువును ఆశీర్వదించి నూతన వస్త్రాలను అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో తాటి చిన్న వెంకటేశ్వర్లు మురహరి రాంబాబు , తాటి సూరిబాబు , సోయం నారాయణ గ రేగళ్ల వెంకటేశ్వరరావు మాణిక్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..





# మంచినీటి సమస్యని పరిష్కరించాలి

### కొయ్యూరు పంచాయతీలో ప్రజల ధర్నా

**చర్ల, జూన్ 23 (మనం న్యూస్) :** రోజువారీగా సరిపడా నీళ్లు సరఫరా చెయ్యాలనినీళ్ల బిందెలతో సిపిఐఎంల్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు కోయ్యూరు పంచాయతీలో శుక్రవారం నిరసన తెలిపారు. కొయ్యురు పంచాయతీలోని రేగుంట, కొయ్యురు, సుందరయ్య కాలనీ గ్రామాల ప్రజలు మంచినీటి సమస్యల పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ రెండు నెలలుగా మంచినీళ్లు రావడంలేదని దాని కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కనీసం బట్టలు ఉతకటానికి గిన్నెలు కడగటానికి స్నానం చెయ్యడానికి కూడా నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పూర్తిగా ఈ గ్రామాలలో విఫలమైందన్నారు. నీళ్లు ఇచ్చేవరకు ఇక్కడనుండి కదిలేది లేదని తెలిపారు. స్థానిక తహశీల్దార్ భరణి బాబు ఘటనా స్థలానికి చేరుకొని ప్రజలకు సరిపడా నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేపిస్తామని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడే ఒక ట్యాంకర్ ని తెప్పించి నీటిని బిందెలో పట్టించిన తర్వాతనే రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల నాయకులు పాలెం నాగరాజు, పార్టీ చర్ల టౌన్ నాయకులు మునిగల శివ, గ్రామస్థులు నర్సిరత్నం, వారా పద్మ, దుర్గ,జ్ఞానమ్మ, వరలక్ష్మి, సత్యం, నాగబాబు,దుర్గయ్య, సాంబా, సారయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన ఎంఎల్ఏ మెచ్చా

### ఆలయాల అభివృద్ధి కోసం వినతి

**దమ్మపేట, జూన్ 22(మనం న్యూస్) :** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం, రావికంపాడు గ్రామంలో నూతన ఆలయ నిర్మాణం కోసం, అన్నపురెడ్డిపల్లి మండలంలో, దమ్మపేట మండలంలోని ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ దేవాదాయ శాఖా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. దమ్మపేట పట్టణ కేంద్రంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ఆలయాల అభివృద్ధి, దేవాలయ భూముల సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంఎల్ఏ వెంట చంద్రుగొండ మండల అధ్యక్షులు దారా బాబు,గంపెన వైస్ చైర్మన్ నలమోతు వెంకటనారాయణ,కుక్కల శ్రీను,ఇనుముల స్వామి,తదితరులు ఉన్నారు.

# మంచినీటికి ఇక్కట్లు

- సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన
- కొన్ని నెలలుగా నీటికోసం ఇబ్బందులు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం పట్టణ ప్రజల మంచినీటి గోసను తీర్చాలని, ప్రతిరోజు టైం ప్రకారంగా మంచినీళ్లు అందించాలని, ప్రతి వార్డుకు తక్షణమే రెండు చేతి బోర్లు, ఒక మినీ వాటర్ స్కీంను ఏర్పాటు చేసి ప్రజల మంచినీటి కష్టాలను తీర్చాలని, సిపిఐ మున్సిపల్ పక్షం కౌన్సిలర్లు, సిపిఐ నాయకులు మహిళలు కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని అక్కడి నుండి ఖాళీ బకెట్లు, బిందెలతో, బ్రెష్ లు చేత పట్టుకొని లుంగీలు కట్టుకొని మెడలో కండవలు వేసుకొని వినూత్నంగా ర్యాలీ నిర్వహించి మున్సిపల్ ఆఫీసు వద్ద బైఠాయించారు. ఖాళీ బిందెలు కుండలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. అదేవిధంగా ఖాళీ కుండలు పగలగొట్టి మున్సిపల్ ఆఫీస్ ముందే సిపిఐ కౌన్సిలర్లు స్నానాలు చేసి నిరసన తెలియజేశారు. ఈ దశలో వన్ టౌన్ పోలీసులకు సిపిఐ కౌన్సిలర్లు నాయకులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ డి ఈ, మున్సిపల్ మేనేజర్, టిపిఓ, అధికారులు మున్సిపల్ ఆఫీసుకు చేరుకొని కౌన్సిలర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వారి ఆందోళన ఆపేది లేదని భీష్మించుకొని నిరసన నినాదాలు మార్మోగేలా మంచినీళ్లు ఇవ్వండి మహాప్రభు అంటూ సిపిఐ నాయకులు, మహిళలు అధికారులను నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి 23 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ 36 వార్డుల ప్రజలు ఏళ్ల తరబడి నెలలు తరబడి మంచినీళ్ల కోసం పడరాని కష్టాలు రోజులు తరబడి పడుతున్నారని ఆవేదన వెలబుచ్చారు. ఎన్నిసార్లు మున్సిపల్ సమావేశాలలో సిపిఐ పక్ష కౌన్సిలర్లు అధికారులకు విన్నవించినా నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తునారని, కిన్నెరసాని రిపేర్లు పైపులైన్ల పేరుతో కోట్లు ఖర్చు పెడుతున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కొత్తగూడెం ప్రజల గొంతులు ఎండుతున్నాయి తప్ప మంచినీళ్లు రావడం లేదని తీవ్రంగా విమర్శించారు. కిన్నెరసాని మంచినీళ్లు అందని రోజున ప్రత్యామ్నాయంగా మిషన్ భగీరథ నీళ్లు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని అధికారులను ప్రశ్నించారు. రేగళ్ల కాలవ తండా నుండి ఫిల్టర్ బెడ్ వరకు నూతన పైపులైను తక్షణం ఏర్పాటు చేయాలని ఫిల్టర్ బెడ్ మత్తులు పూర్తిచేయాలని, 24 గంటలు కరెంటు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి వార్డుకు రెండు చేతి బోర్లు ఒక మినీ వాటర్ స్కీం బోరు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సిపిఐ పక్ష కౌన్సిలర్లు మున్సిపల్ మాజీ కమిషనర్, ప్రస్తుత మున్సిపల్ డి.ఇ.నవీన్ కుమార్ కు మరియు మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి .ఈ నవీన్ కుమార్ మాట్లాడుతూ మరమ్మతలు పూర్తి చేశామని, పైప్ లైన్ పనులు త్వరలో టెండర్ పూర్తిచేసి పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, ఫిల్టర్ పెట్టి తదితర రిపేర్లు కూడా పూర్తి చేసి వార్డుకు రెండు బోర్లు మరియు ఒక మినీ మర్డర్ స్కీం బోరుకు ఏర్పాట్లు చేసి ప్రతిరోజు నీళ్ళు అందేలా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనితో శాంతించిన మునిసిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు సిపిఐ నాయకులు ప్రజలు ఆందోళనను విరమించారు. ఈ నిరసన ఆందోళనకార్యక్రమంలో సిపిఐ పక్ష కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మాజీ కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ పక్ష సెక్రటరీ మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏ ఐటియు సి. పట్టణ కన్వీనర్ పిడుగు శ్రీనివాస్, కౌన్సిలర్లు భూక్య శ్రీనివాస్, బోయిన విజయకుమార్, మునిగడప పద్మజ, నేరెళ్ల సమైక్య ,మాచర్ల రాజకుమారి, మరియు సిపిఐ పట్టణ నాయకులు వివిధ వార్డుల నుంచి వచ్చిన ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# కొత్తగూడెం సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసిన డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు

### ప్లాస్టిక్ వినియోగంతో మానవాళి మనుగడకు ముప్పు : సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్

**ఇల్లందు, జూన్ 23 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు శుక్రవారం కొత్తగూడెం సీ.ఎం.పి.ఎఫ్ ప్రాంతీయ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన సీ.ఎం.పి.ఎఫ్/పెన్షన్ పెండింగ్ సమస్యల గురించి చర్చించి త్వరితగతిన అవి పూర్తి అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా మార్చి 2022 నాటికి సీ.ఎం.పి.ఎఫ్ రికవరీ తాలూకు ఆడిట్ షీట్ ని అందజేసినందుకు కమిషనర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి వై పి ఎం లు శ్రీహరి,కృష్ణ, సీనియర్ (పర్సనల్) అధికారి సాయి స్వరూప్.తదితరులుపాల్గొన్నారు.

**ప్లాస్టిక్ వినియోగంతో మానవాళి మనుగడకు ముప్పు: సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్**

ప్లాస్టిక్ వినియోగంతో మానవాళి మనుగడ కష్టమవుతుందని సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ తెలిపారు. శుక్రవారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా స్థానిక జెకె కాలనీలలోని క్వార్టర్స్ లలో సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులకు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్లాస్టిక్ ను నిషేధించి నారసంచులనే వాడాలని కోరారు. అదేవిధంగా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకు నారసంచులను పంపిణీ చేశారు.తదుపరి కాలనీలలోని డ్రైనేజీలను శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరీ విజయ, సులక్షణ సేవా సమితి మెంబర్లు, సేవా ట్రైనర్లు, డి వై పి ఎం శ్రీహరి,సీనియర్ (పర్సనల్) అధికారి సాయి స్వరూప్, సంఘాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన పోలీస్ కానిస్టేబుల్ ఎస్ఐ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

## – 3390 మంది అభ్యర్థులు హాజరు : 610 గైర్హాజరు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23 (మనం ప్రతినిధి)** : జిల్లా నుండి ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎంపికైన 4 వేల మంది అభ్యర్థులకు గాను ఈ నెల 14వ తేదీ నుండి శుక్రవారం వరకు జరిగిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియకు 3390 మంది హాజరైనట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ ప్రక్రియలో సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని 45 మంది అభ్యర్థులు అనర్హులయ్యారని తెలిపారు. 610 మంది అభ్యర్థులు ఈ ప్రక్రియకు గైర్హాజరయ్యారని వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని సిఇఆర్ క్లబ్ నందు ఈ ప్రక్రియ అభ్యర్థులకు కేటాయించిన తేదీల ప్రకారం చేపట్టడం జరిగిందన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ ప్రక్రియకు హాజరయ్యారు. హాజరైన కొంతమంది అభ్యర్థులు ఉద్యోగాల కొరకు అప్లై చేసుకునే సమయంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కూడా తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వెసులుబాటు కల్పించింది. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. టి ఎస్ ఎల్ పిఆర్ బి నియమ నిబంధనల ప్రకారం ఆన్లైన్ ద్వారా ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తిచేసిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.



# తండ్రిని మించిన తనయుడు

## బెస్ట్ అప్ కమింగ్ షూటర్ అవార్డు అందుకున్న మాస్టర్ రియాన్ పఠాన్

**అన్నపురెడ్డిపల్లి ,జూన్ 23 (మనం న్యూస్):** నైన్త్ తెలంగాణ స్టేట్ షూటింగ్ ఛాంపియన్షిప్ కాంపిటీషన్లో ఓ అరుదైన ఫీట్ను సాధించితన తండ్రిని సైతనం వెనక్కి నెట్టిన కొడుకు ఉదంతమిది.. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అనుపురెడ్డిపల్లి మండలం గుంపెన కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రహీం పఠాన్ తనయుడు మాస్టర్ రేయాన్ పఠాన్ ఈ నెల 14 జూన్ నుండి 21 జూన్ వరకు జరిగిన నైన్త్ తెలంగాణ స్టేట్ షూటింగ్ ఛాంపియన్షిప్ కాంపిటీషన్ ఇన్ ఎయిర్, స్మాల్ బోర్ అండ్ షార్ట్ గన్ ఈవెంట్స్ లో ఆస్పరిన్ షూటర్ స్థానాన్ని దక్కించుకున్నాడు. 50 మీటర్స్ రైఫల్ ప్రోన్ జూనియర్స్ విభాగంలో ఎంక్యూఎస్ లో క్వాలిఫైయింగ్ స్కోర్ సాధించి కేరళలో జరగబోయే ప్రీ నేషనల్స్ ( సౌత్ జోన్ ) లో తన చోటుని దక్కించుకున్నాడు. చాలా తక్కువ సమయంలో కష్టపడి సాధన చేసి, జూనియర్స్ విభాగంలో ప్రీ నేషనల్ లో ఆడటానికి తన స్థానాన్ని దక్కించుకున్నందుకుగాను తెలంగాణ రైఫలః అసోసియేషన్ వారు బెస్ట్ అప్ కమింగ్ షూటర్ అవార్డుతో సత్కరించారు. సీనియర్స్ విభాగంలో తండ్రి జూనియర్స్ విభాగంలో కుమారుడు ప్రీ నేషనల్స్ ఆడటం ఎంతో సంతోషంగా ఉందని రహీం పఠాన్ సంతోషం వ్యక్తం చేశారు. అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటూ తెలంగాణ షూటర్స్ అందరినీ ఆదరిస్తూ, ప్రోత్సహిస్తూ ముందరికి నడుపుతున్న తెలంగాణ రైఫల అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జె.కిరణ్కి , కోచ్ షేక్ మొహమ్మద్ తాహెర్ ఖాద్రీకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. తండ్రి,కొడుకులను పలువురు అభినందించారు.




# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**ఏన్కూరు, జూన్ 23(మనం న్యూస్):** మండల పరిధిలోని ఏన్కూరు, బురద రాఘవపురం గ్రామాల్లోని 110, 111, 112, 115, 116 పోలింగ్ కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్ .వ ం ధ ం సూద న్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి.ముజాహిద్, ఆర్ఐ రాజశేఖర్, బిఎల్ఓలు లాలయ్య, పి.శ్రీనివాస్, ఎం.అరుణ తదితరులు పాల్గొన్నారు.



# యువజన క్రీడలు ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మనం ప్రతినిధి) :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం మరియు తెలంగాణా ఒలంపిక్ అసోసియేషన్ వారి సంయుక్త అద్యర్యంలో ' 37 ' ఒలంపిక్ డే రన్ 2023 ' ను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి సీతారం , కొత్తగూడెం డీ ఎస్సీ అబ్దుల్ రెహమాన్, తెలంగాణా ఒలంపిక్ అసోసియేషన్ నుండి కన్వీనర్ గా వచ్చిన పుట్టా శంకరయ్య కలిసి ఒలంపిక్ జ్యోతిని , ఒలంపిక్ జెండాను ఊపి రన్ ని ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి.సీతారం మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగుడెం జిల్లా క్రీడలకు పేరుపెట్టిందని, జిల్లా నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో తో పాటు సీ ఎం కప్ లో భాగంగా రాష్ట్ర స్థాయిలో 7 పతకాలు సాధించి భద్రాద్రి జిల్లాకు పేరు తేవడం జరిగిందని, ఇంకా ముందు ముందు భద్రాద్రి జిల్లాకు ఎక్కువ పతకాలు వచ్చేలా క్రీడల శాఖ ద్వారా ప్రయత్నం చేస్తామని తెలియచేసారు.

డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పుట్టా శంకరయ్యలు మాట్లాడుతూ, జిల్లాలో గల క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని అలాగే ఒలంపిక్ రన్ కి వచ్చిన క్రీడాకారులని అభినందిచారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్ కుమార్, తిరుమల రావు, లక్ష్మయ్య , స్పోరట్స్ అసోసి యేషన్ సెక్రటరీలు కృష్ణారావు, రమేష్ , ఉదయ్, కాశిహుస్సేన్, జాన్సన్, ఇమామ్ , శ్రీధర్, మొగిలి, స్వాతిముత్యం, హనుమంతు రాజ్ , ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ స్టెల్లా , పీ డి, పీ ఈ టీ లు, క్రీడాకారులు పాల్గొన్నారు .

# 2వ రాజీవ్ గాంధీ యూత్ అన్ లైన్ క్విజ్ పోటీ

## – టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మనం ప్రతినిధి)** : కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా నెల జూలై 2వ తేదీ నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం యువతీ, యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో గల కృష్ణవేణి ఇంటర్మీడియట్, నలంద ఇంటర్, డిగ్రీ విద్యాసంస్థలలోని విద్యార్థులను కలుసుకుని రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు, దగ్గరుండి విద్యార్థులతో ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, స్థానిక రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలు జూలై 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆన్లైన్లో కొనసాగుతుందని తెలిపారు.జనరల్ నాలెడ్జ్ను మెరుగపరుచుకునే లా చేయడం, సాంప్రదాయక విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలో చింపచేయడం, భారతచరిత్ర, తెలంగాణ చరిత, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించడం కోసం క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,బత్తుల వెంకటేశ్వరరావు,కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్రకు సంభాని సంఘీభావం

**కూసుమంచి, జూన్ 23(మనం న్యూస్ ) :** సిఎల్పి నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రకు పీసీసీ నేత, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు పలువురు కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. వీరిలో హఫీజ్ , చెన్ను వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి , పీరియా నాయక్, బెల్లంకొండ కిరణ్, వినోద, సైదులు, రామారావు, తదితరులు ఉన్నారు.



# నరేంద్రమోడీ సంక్షేమ పథకాలు ప్రపంచానికే ఆదర్శం

## జిల్లా యువ మోర్చా మాజీ అధ్యక్షులు తారప్రసాద్

**మణుగూరు, జూన్ 23 (మనం న్యూస్) :** ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచానికే ఆదర్శమని బిజెపి యువ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు తార ప్రసాద్ పేర్కొన్నారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమం మణుగూరు పట్టణ కమిటి ఆద్వర్యంలో ,శేషగిరి నగర్ శక్తి కేంద్రము నందు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పినపాక నియోజక వర్గ కన్వీనర్ పున్నమ్ భిక్షపతి, శక్తి కేంద్ర ఇంచార్జీ మీసాల దుర్గారావు, టౌన్ అద్యక్షులు లింగంపల్లి రమేష్ మాజీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తార ప్రసాద్ పాల్గొని మోడీ పాలన గురించి వివరించారు. శేషగిరి నగర్ బూత్ పరిధిలో దాదాపు 90 కుటుంబాలను కలిసి కరపత్రాలు పంచి, డోర్ స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ .గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు .శక్తి కేంద్ర ఇంచార్జ్ మీసాలదుర్గారావు.మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్ర సరస్వతి. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రోజు నాగమణి. పట్టణ ప్రధాన కార్యదర్శి బీర రమేష్. ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అనబత్తుల వెంకన్న. సీనియర్ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు. ప్రశాంత్. కేకే రావు , రోహిత్, జ్ఞాన దీప్, మున్నా కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కార్యక్రమాలు బాధ్యతతో నిర్వర్తించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి

**ఖమ్మం, జూన్ 22 (మనం బ్యూరో) :** ఆరోగ్య కార్యక్రమాలు బాధ్యతతో నిర్వహించాలని ఇచ్చిన లక్ష్యాలను సాధించడానికి సరైన ప్రణాళిక సిద్ధం చేసి అమలుచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మాలతి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో గల ప్రోగ్రామ్ అధికారులు,వైద్యాధికారులు, లాబ్ టెక్నీషియన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ మాతాశిశు సంక్షేమ కార్యక్రమాలు, వ్యాధినిరోధక టీకాలు,సంక్రమణ, అసంక్రమ న వ్యాధులు నియంత్రణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే ప్రతి సేవలను ఆన్ లైన్లో నమోదు చేసి అన్ని కార్యక్రమాలలో జిల్లాను ముందుంచాలని చెప్పారు. ముఖ్యంగా వ్యాధినరోధక టీకా పిల్లలందరికీ ఇచ్చి ఆన్ లైన్ చేయాలని ఈ విషయంలో జిల్లా వెనకంజలో ఉందని, దీనిని సరిచేయాలని ఆదేశించారు. అలాగే



సబ్ సెంటర్ నిర్మాణ పనులు పర్యవేక్షించాలని, అలాగే సీకెల్ సెల్ వ్యాధులు నియంత్రణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ బీ పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెంచి న్యూట్రియన్ కిట్స్ పంచాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పిఓ లెప్రసీ డాక్టర్ ప్రవీణ, పిఓ ఎంసి హెచ్ డీ సైదులు, డి టి సి ఓ డాక్టర్ సుబ్బారావు ,పి ఓ సీ హెచ్ ఐ డాక్టర్ ప్రమీల వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో పెండింగ్ బిల్స్ ఇచ్చే వరకు

# మధ్యాహ్న భోజన వంట బంద్

## – 36 గంటల నిరసన దీక్షలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మనం ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం మిడ్డే మిల్ వర్కర్స్ కు చెల్లించాల్సిన గత ఏడాది మెనూ బడ్జెట్ ను ఇచ్చే వరకు అన్ని పాఠశాలలో మధ్యాహన బోజనం వంట పనులు బందు చేస్తాం అని ఏఐటీయూసీ రాష్ట కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలియచేసారు .గత రెండు రోజులుగా కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల 36 గంటల నీరసన దీక్ష గత రాత్రి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళలో, తెలంగాణ ఆడబిడ్డలు ప్రభుత్వానికి పెట్టిన పెట్టుబడి డబ్బులు ఇవ్వాలని అర్ధరాత్రి జాగారం చేయటం కంటే ఇంకా దరిద్రం ఏమి ఉంటుందని నరాటి ప్రసాద్ విమర్శించారు.రాష్టం మొత్తం ఏ ఒక్క పాఠశాల విద్యార్థికి ఒక్కపూట బోజనం పెట్టకుండా నిర్లక్ష్యంగా ఉన్న సీఎం కెసిఆర్ తీరు తెలంగాణ ప్రతిష్ట దిగజారుడికి పరాకాష్ట అని అన్నారు. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పసి బిడ్డల కు అన్నం పెట్టిన ఆడకూతురులని వేధించటం సరికాదని కులాలు పేరుతో విద్యార్థులను క్లాస్ రూమ్ లో విడదీసి అన్నం పెట్టినందుకు బిల్స్ కులాల వారీగా ఇవ్వటం చాలా దుర్మార్గం అని విమర్శించారు. రోజుకు 33 రూపాయల వేతనం ఇచ్చి మహిళలతో వెట్టి చాకిరి చేపించు కోవటం దుర్మార్గం అని తక్షణం సీఎం కెసిఆర్ ఇచ్చిన 3 వేల వేతనం పెంపును అమలు చేసి కేరళ



మోడల్ గా రోజుకు 600 వేతనం అందించాలి అని , పిఎఫ్, ఇన్సూరెన్స్ , ఐడి కారడ్స్ , గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి , మున్నా లక్ష్మి కుమారి, లక్ష్మి నారాయణ్, అక్కి నర్సింహారావు, దాసుల పుష్ప , మంగ , పద్మ తదితరులు పాల్గొన్నారు.సమ్మె శిబిరం వద్దకు వచ్చి హామీ ఇచ్చిన డిఇఓ సోమశేఖరశర్మ :– శిబిరంలో వర్కర్లకు వారం రోజుల్లో బిల్స్ అన్ని అందిస్తామని, కలెక్టర్ చొరవ తీసుకోని తగు బిల్స్ అందించి ,ఇతర సమస్యలు పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అన్నారు డిఇఓ పాటు ఎంఇఓ శ్రీరామ్మూర్తి , జుంకిలాల్ , శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ ఆఫీసీర్ ట్రైనీలను అభినందించిన జీఎం పర్సనల్ బసవయ్య

## – నిబద్ధతతో పని చేయాలని సూచన

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (మనంప్రతినిధి) :** సింగరేణి సంస్థ మే నెలలో నిర్వహించిన వెల్ఫర్ ఆఫీసర్ ట్రైనీ ఇ–1 గ్రేడ్ (ఇంటర్నల్) గా సెలెక్ట్ అయి ఉద్యోగం పొందిన 6 గురు అభ్యర్ధులకు శుక్రవారం జీఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్సి కె బసవయ్య



శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కె బసవయ్య మాట్లాడుతూ, ఈ సందర్భంగా ఇంతకాలం కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ గా పనిచేసి ఈ పరీక్షలో అర్హత సాధించిన పి సాయికృష్ణను జనరల్ మేనేజర్ పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య అభినందించారు. అలాగే మిగతా అయిదుగురినీ కూడా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం చేస్తూ, అధికారిగా ఉద్యోగొన్నతి పొందడం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడాలని పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు మాట్లాడుతూ, పదోన్నతి పొందినందుకు చాలా సంతోషంగా ఉందని సింగరేణి సి అండ్ ఎండి ఎన్ శ్రీధర్ కు, డైరెక్టర్లకు, జనరల్ మేనేజర్లకు శుభాకాంక్షలు తెలిపిన జీఎం పర్సనల్ కె బసవయ్యకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిజీఎం పర్సనల్ కె శ్రీనివాస రావు, ధనపాల్ శ్రీనివాస్, జీవి కిరణ్ కుమార్, శివకుమర్ పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

**పినపాక, జూన్ 23(మనం న్యూస్):** పినపాక మండలం పినపాక గ్రామానికి చెందిన కొమరం రామచంద్రమూర్తి (48) శుక్రవారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన చోటుచేసు



కుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రామచంద్రమూర్తి తన పొలంలోని చెట్టును నరుకుతుండగా ప్రమాదవశాత్తు నరికిన మండల పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ తీగలపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. విషయం తెలిసిన ఈ బయ్యారం పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి పై ఆరా తీశారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం తరలించారు. బీద కుటుంబాన్ని ఆర్థికపరంగా ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.



# రాజీవ్ క్విజ్ కాంపిటీషన్ పై రాయల ప్రచారం

**కూసుమంచి, జూన్ 23 (మనం న్యూస్) :** కూసుమంచి మండల పరిధిలో నిరుద్యోగ యువతతో, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సమావేశమై రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ నమోదు, యూత్ డిక్లరేషన్ పై నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ,రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్లో ప్రతి ఒక్క విద్యార్థి, నిరుద్యోగ యువకులు పాల్గొనాలని కోరారు. గత తొమ్మిదేళ్ల కేసీర్ పరిపాలనలో విద్యార్థి నిరుద్యోగ లోకానికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు, నిరుద్యోగులకు ఏమి చేయబోతుందో వివరించారు..

# మండలాన్ని పలకరించిన తొలకరి

**కూసుమంచి, జూన్ 23(మనం న్యూస్) :** ఎండలు మండుతున్న వేళా కూసుమంచి మండలాన్ని వరుణడు పలకరించాడు. ఉష్ణతాపంతో అల్లాడుతున్న స్థానికులను తొలకరి చినుకులు పలకరించాయి. గత వారం పది రోజులుగా 44–45 డిగ్రీల ఉష్ణోగ్రతలు



రికార్డ్ స్థాయిలో నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం తొలకరి పలకరించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు కూడా వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభించనున్నారు.

# అడవిదున్న సంచరిస్తుందంటూ పుకార్లు

## – వీడియో వైరల్

**ఏన్కూరు, జూన్ 23(మనం న్యూస్) :** మండల పరిధిలోని తిమ్మారావుపేట నుండి మూల పోచారం, చీమలపాడు వెళ్లే రహదారిలో అడవి దున్న సంచరిస్తుందంటూ శుక్రవారం వాట్సాప్ ల్లో వీడియో వైరల్ అయింది. ఆ రహదారి గుండా రావడానికి ప్రజలు



భయపడుతున్నారు. పరిసర గ్రామాలైన నెమలిపురి, మూల పోచారం, రంగాపురం గ్రామస్తులు పొలాలకు వెళ్లడానికి భయపడిపోతున్నారు. గత కొన్ని రోజుల క్రితం వేసవిలో దాహార్తిని తీర్చుకునేందుకు అడవి దున్న వచ్చి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా పుకారేనని, దీన్ని ఎవరు నమ్మవద్దని అటవీ అధికారులు స్పష్టం చేశారు. ఆ వీడియో ఇక్కడిది కాదని తెలిపారు.

# దత్తత గ్రామాల్లో విద్యుత్ లోక్ అదాలత్

**మధిర, జూన్ 23 (మనం న్యూస్):** విద్యుత్ శాఖ మధిర మండలంలో దత్తత గ్రామాలైన అలీనగరం, ఖమ్మంపాడు గ్రామాలలో విద్యుత్ అదాలత్ కార్య క్రమాలు నిర్వహించారు. మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో వినియోగ దారులు విద్యుత్ పరమైన సమస్యలను తెలియపరచి పరిష్కారం పొందారు. అదేవిధంగా ఈ అదాలత్ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు తమ కుల ధ్రువీకరణ పత్రాలను విద్యుత్ కనెక్షన్ కి అనుసంధానం చేయుటకు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ కె నాగేశ్వరావు, మధిర విద్యుత్ రెవెన్యూ కార్యాలయ జే ఏ ఓ శివాని మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# యువభారతశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చేయూత

**దమ్మపేట, జూన్ 22(మనం న్యూస్):** దమ్మపేట గ్రామానికి చెందిన సాకినక పవన్ కి యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,20,000/ ఆర్థిక సహాయాన్ని దమ్మపేట అర్బన్ కాలనీ కి చెందిన సాకినక పవన్ కుమార్ 23 సం గత కొన్ని రోజులుగా క్యాన్సర్ ట్యూమర్ మరియు లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని బసవతారకం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ అందరి సహాయ సహకారాలతో సోషల్ మీడియా ద్వారా రూ :-1,20,000 ఫండింగ్ చేయడం జరిగింది.ఆ మొత్తం 1,20,000 ఫౌండేషన్ ముఖ్య సభ్యులు స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి పవన్ తల్లి గారికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా పవన్ తల్లి మాట్లాడుతూ ఆపదలో ఉన్న తమ కొడుకు కోసం ప్రతి ఒక్కరికి మరియు ఆపదలో తమకు అండగా నిలబడిన యువ భారత్ శక్తి ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# పొంగులేటి ముఖ్య అనుచరుల సమావేశం

**బూర్గంపహాడ్ జూన్ 23 (మనం న్యూస్):** జూలై మొదటి వారంలో ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జన సమీకరణకు ఆయన ముఖ్య అనుచరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .మండలం నుంచి భారీగా పొంగులేటి అభిమాను లను తరలించేందుకు సిద్ధమవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీల నాయకులు పాల్గొన్నారు.



# గురుసేవగా మెగా రక్తదాన శిబిరం......

## డా. కృష్ణ చైతన్య స్వామి

**భద్రాచలం, జూన్ 23( మనం న్యూస్):** పట్టణంలోని శ్రీ అహోబిల మఠం వేదికగా శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ అహోబిలం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శ్రీవన్ శఠకోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామివారి 68 వ తిరు నక్షత్ర మహోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో అన్నార్తులకు అన్నదానం,వస్త్రదానం తో పాటు మెగా రక్తదాన శిబిరాలనుకూడా నిర్వహించినట్లు తెలిపారు. ఎంతోమంది నృసింహ భక్త కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, గత కొన్ని సంవత్సరాలుగా తమ గురువుగారి తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.కృష్ణ చైతన్య స్వామి ట్రస్టీ శ్రీధర్ స్వామి నృసింహ సేవా వాహిని బృందం తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఇంటింటి ప్రచారం...

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 23( మనం న్యూస్):** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో జుబ్బురి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో కూడా బిజెపి పార్టీ బలోపేతంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బాల వెంకటరెడ్డి, జుబ్బురు మల్లేశ్వరరావు, జుబ్బూరి వెంకటేశ్వరరావు, చిలుకూరు వెంకటరెడ్డి. కంచు రామకృష్ణ. కొంగల శీను.తదితరులు పాల్గొనడం జరిగింది.



# బీఆర్ఎస్‌లో లేరనే మువ్వా పై కక్ష సాధింపు చర్యలు

- సైంక్షేమ కార్యక్రమాలన్నింటిలోనూ అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు బనాయింపు
- కోర్టుల నుంచి స్టే వచ్చినా ఇంకో రకమైన తప్పుడు కేసుల్లో ఇరికించాలనే ధోరణి
- తీరు మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో పరాభవం తప్పదు
- 123వ మహాజన సభలో ప్రస్తుత ఛైర్మన్, ప్రభుత్వానికి డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హెచ్చరిక



**ఖమ్మం, జూన్ 23(మనం బ్యూరో) :** బీఆర్ఎస్ పార్టీలో లేరనే దురుదేశ్యంతో మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు పై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పేర్కొన్నారు. డీసీసీబీ 123వ మహాజన సభ సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.... 2005 నుంచి డీసీసీబీ పాలకవర్గంలో పనిచేస్తూ వస్తున్నాను. కానీ 2020 ఫిబ్రవరిలో ఏర్పాటు అయిన ప్రస్తుత పాలవర్గ పని తీరు బ్యాంకుల ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ఉంది. 2013 నుంచి 2018 వరకు డీసీసీబీ ఛైర్మన్ గా మువ్వా విజయబాబు కొనసాగిన సమయంలో నేను కూడా డైరెక్టర్ గా ఉన్నాను. అప్పుడు జరిగిన అన్ని నిర్ణయాలు బోర్డు యొక్క ఆమోదంతోనే జరిగాయి. ఆ సమయంలో నూతన బ్యాంకులను ఏర్పాటు చేయడం, డిపాజిట్లను రెట్టింపు చేయించడం, రైతులకు సహాయకారిగా ఉండాలనే సద్దుదేశ్యంతో రైతు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం, చనిపోయిన రైతు కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10వేలను అందజేయడం, అతి తక్కువ ఖర్చులో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రైతుల కోసం ప్రత్యేకంగా ఆసుపత్రి నిర్మించడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కానీ వీటన్నింటిని పక్కనబెట్టి కొంతమందికి అక్రమ పద్దతిలో రుణాలివ్వడం జరిగిందని పేర్కొంటూ మువ్వా పై అక్రమ కేసులు పెట్టారు. వాస్తవానికి బోర్డు పాలసీలను మాత్రమే నిర్ణయిస్తుంది. ఆ పాలసీలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సి ఉంటుంది. 21 మంది అక్రమంగా రుణాలు పొందిన మాట వాస్తవేమే అయినప్పటికీ అందులో ఛైర్మన్ తప్పిదం కానీ పాలకవర్గం తప్పిదం కానీ ఏమి ఉండదు. కేవలం బ్యాంకు డాక్యుమెంట్లు, షూరిటీలు తదితర అంశాలను పరిశీలించి రుణాలు మంజూరు చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ వారు చేసిన తప్పిదాన్ని కూడా మువ్వా పై నెట్టే ప్రయత్నం చేస్తూ కేసులు పెట్టారు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారంగా మువ్వా కోర్టు కు వెళ్లి స్టే పొందడం జరిగింది. అయినప్పటికీ ఇంకో రకమైన తప్పుడు కేసుల్లో ఇరికించాలనే ధోరణితో కేసును సీఐడీకి బదిలీ చేశారు. నూతన బ్రాంచీల ఏర్పాటు, గోద్రెజ్ కంపెనీ లాకర్లు ఏర్పాటు చేయడం, కాలానికనుగుణంగా కంప్యూటరైజేషన్ తో బ్యాంకులను అభివృద్ధి పథంలో నిబంధనల ప్రకారమే తీసుకువెళ్లినా వీటిల్లోనూ తప్పిదాలు జరిగాయని పేర్కొంటూ అస్సలు సంబంధమే లేని వ్యక్తులను ఇందులో భాగస్వామ్యులను చేసి వారి ద్వారా మువ్వా పై తప్పుడు కేసులు పెట్టించి అరెస్ట్ చేయించే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. వాస్తవానికి బ్యాంకుకు సంబంధించి ఏ కార్యక్రమం జరిగిన దానికి బోర్డు ఆమోదం ఉంటుంది. దాంతో పాటు ప్రతి సంవత్సరం ఆడిట్ కూడా ఉంటుంది. కానీ అవేమి పట్టనట్లుగా తమ ప్రభుత్వానికి మేమంతా వ్యతిరేకంగా ఉన్నామనే దురుదేశ్యంతో మువ్వా పై అక్రమ కేసులను బనాయించి అరెస్ట్ చేయించే ప్రయత్నం జరుగుతుంది. అదేవిధంగా నాన్ అగ్రికల్చర్ నుంచి డైరెక్టర్ గా కొనసాగుతున్న మేకల మల్లిబాబు యాదవ్ కు అన్ని అర్హతలు ఉన్నప్పటికి అనర్హత వేటు వేస్తూ నోటీసులు జారీచేయడం ఎంతవరకు సమంజసం. ఇందుకు సంబంధించి కూడా ట్రిబ్యునల్ కు వెళ్లి స్టే తీసుకోవడం జరిగింది. రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు కొనసాగుతున్న డీసీసీబీ బ్యాంకు ప్రతిష్ట రాష్ట్ర ప్రభుత్వం అనైతిక చర్యల వల్ల దిగజారుతుంది. ఇప్పటికే ఈ బ్యాంకు ద్వారా జిల్లాలో లక్షా 30వేల మందికి పైగా రుణాలు పొంది ఉన్నారు. రూ.1100కోట్లకు పైగా డిపాజిట్ చేయబడి ఉంది. కానీ ప్రస్తుత ఛైర్మన్, ప్రభుత్వ చర్యల వల్ల బ్యాంకు ప్రతిష్ట దిగజారే అవకాశం ఉంది. డిపాజిట్లు కూడా కోల్పోయే అవకాశం ఉంది. ఈ రకమైన ధోరణిని మానుకోకపోతే రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం వస్తుంది. దానిని ఆసరాగా చేసుకుని మీ పైన కూడా ఇదే రకమైన ధోరణిని మేమూ అవలంభించవల్సి వస్తుందని ప్రస్తుత ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తుళ్లూరి బ్రహ్మయ్య తన ప్రసంగాన్ని ముగించారు.

# ఇంటింటికి బిజెపి శ్రేణుల ప్రచారం

**తిరుమలాయపాలెం, జూన్ 23 (మనం న్యూస్) :** బిజెపి జాతీయ రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పరిపాలనలో సంబంధించిన ప్రభుత్వ పథకాలను ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ దోసపాటి ఉపేందర్ ధర్మపురి సతీష్ ఇందూరి మహేష్ నరేష్ మధు నవీన్ తదితరులు పాల్గొన్నారు



# ఇమ్మానియేల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

**చర్ల, జూన్ 23(మనం న్యూస్) :** మండలంఓలని భూములంక గ్రామానికి చెందిన తన్నీరు రాజేష్ అనే వ్యక్తి జూన్ 5వ తారీఖున రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. రాజేష్ కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కు అయినటువంటి తన్నీరు రాజేష్ చనిపోవడంతో భార్య పిల్లలు చాలా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఇమ్మానుయేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్ కొత్తగూడెం గ్రామంలో వున్నా ఛైర్మన్ రవికుమార్ వారి పిల్లల చదువులకై ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మరణించిన రాజేష్ కుటుంబ సభ్యులు ట్రస్ట్ ఛైర్మన్ రవికుమార్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. కార్యక్రమంలో దనాకుల శ్రీను, వైస్ ఛైర్మన్ జానీ, పాయం రవి, చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

## పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జూలకంటి సాగర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, జూన్ 23 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుబ్లేడు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గండమల్ల నవీన్ ను శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు జూలకంటి సాగర్ రెడ్డి పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మండలం, పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గండమల్ల నవీన్ ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం 2005-2014 వరకు అప్పటి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దింగిడేలా రాజేందర్, నాయకులు డాక్టర్ గోపినాద్, హరిబాబు, విద్యాసాగర్, మెట్టు వెంకటేశ్వర్లు, వారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో చురుకుగా పని చేశారని తెలిపారు. తెలంగాణ దళిత ఉద్యమకారుడైన గండమల్ల నవీన్ జీవితాన్ని కాలం కాటేసినట్లు అనుకోని ఊహించని రోడ్డు ప్రమాదం జరగడంతో వెన్నుముక విరిగి గత 10 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై జీవచ్ఛవంలాగా పడి నరకయాతన అనుభవిస్తున్నడని, తన మందుల కోసం నెలకు



8-10 వేల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అతని దీన పరిస్థితి గురించి గతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు దృష్టికి తీసుకెళ్లి విన్నవించినా ఆదుకుంటామని చెప్పి నేటివరకూ నెరవేర్చలేదని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుడైన గండమల్ల నవీన్ కుటుంబాన్ని సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రసాల నాగరాజు,పెరుగు ఉపేందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**ఖమ్మం, జూన్ 22 (మనం బ్యూరో) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మంలోని మాదగాని దుర్గా సోదరుడు మాదగాని సైదులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయాన్ని అందజేశారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ లోని తాళ్ళేసతండా గ్రామానికి చెందిన మాజీ డీసీసీ అధ్యక్షులు బానోత్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్నందున పరామర్శించి ఓదార్చారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై పట్టువస్త్రాలను కానుకగా అందజేశారు.



# టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధుల సమావేశానికి హాజరైన మద్ది శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, జూన్ 23(మనం న్యూస్) :** హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధుల సమావేశానికి జిల్లా నుండి మద్ది శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా, టీపీసీసీ రాష్ట్ర నూతన ఇంచార్జి సెక్రటరీ మన్సూర్ అలీ హాజరై, దిశ నిర్దేశం చేశారు. టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, అధికార ప్రతినిధులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, పార్టీ లైన్ ను ప్రజల్లోకి తీసుకవేళ్లాలని అన్నారు. ఏఐసీసీ సెక్రటరీ, మాజీ ఎంఎల్‌ఏ సంపత్ కుమార్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితర ప్రముఖుల ప్రశంగించారు. అనంతరం ఏఐసీసీ సెక్రటరీ మన్సూర్ అలీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సంపత్ కుమార్‌లను మద్ది ఘనంగా సన్మానించారు.



# చిరకాల కోరికను నెరవేర్చిన ఎమ్మెల్యే కందాళ

**కూసుమంచి, జూన్ 23(మనం న్యూస్) :** కూసుమంచి మండలం నాయకన్ గూడెం-భవత్ వీడు గ్రామ రైతుల కోరిక మేరకు ,ప్రత్యేక చొరవ తీసుకొని గత 40 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకొని భగత్ వీడు మేజర్ (నాగార్జున్ సాగర్ కాలువ) మరమ్మత్తులకు, 15 లక్షల నిధులు మంజూరు చేయించి, మరమ్మత్తు పనులకు ,పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ , బానోతు శ్రీనివాసరావు, సర్పంచి కాసాని సైదులు, , పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆశిక్ పాషా,కంచర్ల వీరారెడ్డి ,పాలేరు ఉపేంద్ర చారి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు





# రూరల్ ఎస్ఐగా ఎండి ఉఫతుల్ రఫీ బాధ్యతలు స్వీకరణ

**మధిర,జూన్23(మనం న్యూస్):** మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఎండి ఉఫతుల్ రఫీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎస్ హెచ్ ఓ గా కొనసాగిన కె శ్రీధర్ సీఐగా ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన ఎస్ఐ రఫీకి స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.



# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జెసి

**కారేపల్లి రూరల్, జూన్ 23 (మనం న్యూస్) :** మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ పరిశీలించారు. పాఠశాల ఆవరణ పోలింగ్ కేంద్రంలోని మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వారితో పాటు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తూమాటి శ్రీనివాసరావు, గిర్ధావర్ సామినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# జేఈఈ ఫలితాల్లో తెల్దారుపల్లి విద్యార్థి సత్తా....

**ఖమ్మం రూరల్, జూన్ 23(మనం న్యూస్):** వ ం డ లం లో ని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన భూక్య నాగరాజు జేఈఈ మెయిన్స్ బీఆర్కు ఫలితాలలో ఎస్టీ విభాగంలో ఆల్ ఇండియా 1599వ ర్యాంకు సాధించాడు.నాగరాజు పదవ తరగతి వరకు మణుగూరు గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాల్లో 10 జిపిఏ సాధించాడు.ఇంటర్ లక్ష్మీదేవిపల్లి మండలం లోని సోషల్ వెల్ఫేర్ లో చదివి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మెరుగైన ర్యాంకు సాధించాడు.ఈ సందర్భంగా నాగరాజును ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు, కోటేశ్వరరావు, సర్పంచ్ సిద్ధినేని కోటయ్య,జాలారు సంగయ్య, జక్కంపూడి కృష్ణ తదితరులు అభినందించారు.



# 'కోణార్క్'లో 41 కేజీల ఎండు గంజాయి స్వాధీనం

**మధిర,జూన్22(మనం న్యూస్):** కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ( భువనేశ్వర్ నుండి ముంబయి వెళ్ళు ) లో ఎక్సైజ్ స్టేషన్ మధిర , ఆర్ పి ఎఫ్ మరియు జి ఆర్ పోలీస్ కలసి నిర్వహించిన తనిఖీల్లో మధిర రైల్వేస్టేషన్ లో( 4) బ్యాగ్స్ లో (17) పాకెట్స్ ల లో మొత్తం (41 ) కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కె నాగేశ్వరరావు తెలిపారు. దీని విలువ సుమారుగా 2,00,000/- రూపాయల వరకు వుంటుంది అని, నిందితులు ఎవరూ దొరకలేదని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐ చంద్రశేఖర్ శార్వాణి, సిబ్బంది రజాలి, గోపయ్య, రియాజ్, ముస్తఫా, జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి , ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తే ఊరుకోం

## వ్యకాస రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాస్

**తిరుమలాయపాలెం, జూన్ 23 (మనం న్యూస్):** ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తే సహించేది లేదని, కూలలతో పెట్టుకుంటే కూలిపోవటం తథ్యమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీను, జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. స్థానిక తిరుమలాయపాలెం పిండిపోలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథక పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పనుల కార్మికులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నెరవేరియం చేసే దానికోసం బిజెపి ప్రభుత్వం చూస్తుందని దానికోసమే బడ్జెట్లో నిధులు తగ్గించారని వారి సందర్భంగా తెలియజేశారు. కూలీలతో పెట్టుకుంటే పతనం ఖాయమని హెచ్చరించారు. భవిష్యత్తులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 26వ తారీఖున మండల కేంద్రాల ముందు ధర్నాలు జరుగుతున్నాయని, ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపీఎస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెర్సుల వెంకటేష్, కొమ్ము వెంకన్న, బచ్చలకూరి రాములు, రాము, నాగాటి సురేష్, పప్పుల ప్రసాద్, పప్పుల ఉపేందర్, పిట్టల పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

**తిరుమలాయపాలెం, జూన్ 23 (మనం న్యూస్) :** రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు అస్తవ్యస్తంగా ఉండడంతో ఇటీవల హైకోర్టు సుమోటో కేసుగా భావించి ఆయా జిల్లాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను అధిగమించేందుకు శుక్రవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి ఎండి జావిద్ పాష కళాశాలను సందర్శించారు. తరగతి గదులను టాయిలెట్స్ ను తాగునీరు కళాశాలలో పరిశుభ్రతను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాస్ రావు ను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో టాయిలెట్స్ అవసరం ఉందని ఎన్ఎస్ఎస్ యూనిట్ గురించి ఆయన సివిల్ జడ్జికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బి రామయ్య కళాశాల అధ్యాపక సిబ్బంది తెలిపారు



## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఛాయాదేవి

**కారేపల్లి, జూన్23 (మనం న్యూస్);** సింగరేణి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఈ జూసాల ఛాయాదేవిని నియమిస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళ





కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య సమక్షంలో శుక్రవారం అందజేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ పదవికి పోటీ చేయడంతో పాటు పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విస్తృతంగా పనిచేస్తూ అందరి మన్ననలను చూరగొన్న ఛాయాదేవికి మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవి లభించింది ఈ సందర్భంగా ఛాయాదేవి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతను నిర్వహిస్తూ పార్టీ ఉన్నతికి కృషి చేస్తానన్నారు రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు సునీతా రావు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాయకురాలు సౌజన్య కృతజ్ఞతలు తెలిపారు. ఈశాల ఛాయాదేవిని అభినందించిన వారిలోమండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సురేందర్ మనియార్, జగన్, గడ్డం వెంకటేశ్వర్లు, ఈసాల వెంకటేశ్వర్లు, గుండ్ల జగన్నాథం, భూక్య పద్మ, ఎంపీటీసీ భూక్య పార్వతి, ధరావత్ బద్రు, పోలగాని శీను ఓం బూబ్, గమ్మిడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్

**కూసుమంచి, జూన్ 23(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలని సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్ డిమాండు చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం



కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే జులై నెల నుండి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని ప్రకటిస్తున్నారని, గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుందని మూడు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం ఎలా పూర్తవుతుందో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు లేనివారికి స్థలాలను ఇవ్వాలని, నూతన నిర్మాణం చేసుకునే గృహాలకి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన హామీలు భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని ప్రకటించారని, ఇంతవరకు రుణమాఫీకి రైతులు నోచ్కోలేదని ఇప్పటికైనా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మల్లెల సన్మానత రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, వెల్లంపల్లి అశోక్, బిక్కసాని గంగాధర్, కర్ణ బాబు, మూడు గన్యా నాయక్, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐబి గెస్ట్ హౌస్ ఆధునీకరణకు రూ. 25 లక్షల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే కందాళ

**కూసుమంచి జూన్ 23 , ( మనం న్యూస్ )** :కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో శిథిలావస్థాలో ఉన్న ఐ బి గెస్ట్ హౌస్ ఆధునీకరణ చేయుటకోసం 25 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గెస్ట్‌హౌజ్‌ను ఎంఎల్ఏ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే పనులు ప్రారంభించి ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు ,సర్పంచి కాసాని సైదులు, టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా, ఆ లింగ గోవిందరెడ్డి ,కంచర్ల వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## భట్టీని పరామర్శించిన టిడిపి నాయకులు

### పాదయాత్రకు సంఘీభావం







**మధిర,జూన్23(మనం న్యూస్):**ప్రజా పాదయాత్రలో స్వల్ప అస్వస్థతకు గురిఅయ్యి నకిరేకల్ నియోజకవర్గం, సూర్యపేట సమీపాన కేతేపల్లి శిబిరంలో విశ్రాంతి తీసుకొంటున్న సిఎల్పి నేత మల్లుభట్టి విక్ర మార్కని టిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వేమూరిసునీల్ కుమార్ పరామర్శించారు. భట్టి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ రామనాథం అడిగి తెలుసుకుని సీనియర్ వైద్యుడిగా ఆయనను ఎక్జామిన్ చేసి జ్వరం పూర్తిగా తగ్గటకు మరో రెండు రోజులు పాదయాత్రలో విరామం అవసరమని సూచించారు. ఓ ఆర్ ఎస్ , పండ్లరసాలు తీసుకుంటూ, కొద్ది రోజులపాటు తక్కువ దూరాన్ని నిర్దేశించుకుని పాదయాత్ర కొనసాగించాలని సూచించారు. తదుపరి కొనసాగే వారి ప్రజా పాదయాత్ర ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు జయప్రదం కావాలని టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు.

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

### ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ



**ఎర్రుపాలెం, జూన్ 23 ( మనం న్యూస్) :** హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా శుక్రవారం భీమవరం గ్రామం లో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీల తో కలిసి జోడో యాత్ర ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో యాత్ర గురించి వివరిస్తూకాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు వెంటనే 2 లక్షలు రుణ మాఫీ,ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం,రైతు పంటకు గిట్టుబాటు ధర,రైతుకు పెట్టుబడికి ఎకరాకు 15000 ఆర్థిక సహాయం,రూ: 500 లకే గ్యాస్ సిలిండర్ఇంకా మరిన్ని పథకాలు ఇస్తుందని ప్రజలకు తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని,రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు.అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలుతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని,ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరమల శ్రీనివాస రెడ్డి,నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు,కంచర్ల వెంకట నర్సయ్య,యెన్నం పిచ్చిరెడ్డి,షేక్ జానీభాషా,నందిగాం ప్రభాకర్,గుర్రాల శ్రీనివాస రెడ్డి,యరమల రాజేశ్వర రెడ్డి,శీలం నాగిరెడ్డి,శీలం వెంకట రామిరెడ్డి,యరమల గోపాల్ రెడ్డి,ఐలూరు తిరుపతి రెడ్డి, గుర్రాలు కృష్ణారెడ్డి,పెద్ద అంకాలు,ఎ ల్లావుల శ్రీను,శీలం వెంకటేశ్వర రెడ్డి,సంగెపు అనీల్,బొబ్బిల్లపాటి రమేష్,మొండ్రు దేవదాసు,కొట్టే మిఖాయిల్,కోట ఆదాం, కోట లాజరు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఇళ్ల స్థలాలకై తహసీల్దార్ కు వినతి

**మధిర/బోనకల్, జూన్ 23(మనం న్యూస్):** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా పనిచేస్తూ, నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు సేకరిస్తున్న అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ



శుక్రవారం తహశీల్దార్ సిహెచ్ రమణ కి జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐజేయు నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, టి యు డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తేనె వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి సురభి వెంకన్నలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జర్నలిస్టులకు వెళ్ళ స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులైన లోక సభ సభ్యులు నామా నాగేశ్వరరావు, శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు లను కలిసి వినతి పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే మధిర డివిజన్ ప్రధాన కార్యదర్శి తమ్మారపు బ్రహ్మం, సీనియర్ పాత్రికేయులు పారా శ్రీనివాసరావు, డివిజన్ ఉపాధ్యక్షులు రేగళ్ల శ్రీనివాస్, డివిజన్ సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆకెన పవన్ లు పాల్గొన్నారు.

## 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి...

### బండి రమేష్

**ఖమ్మం రూరల్, జూన్ 23(మనం న్యూస్) :** అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాల సాధనకై సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 26న ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో శుక్రవారం సిపిఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశం మండల నాయకులు నందిగామ కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న వితంతు,వృద్ధాప్య,ఒంటరి,వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈనెల 26న జరిగే ధర్నాకు అర్హులైన ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని కోరారు.



## 2023 నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ లో సీటు సాధించిన ఐనాల సౌగంధి యశస్విని

### అభినందించిన ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, గురుకులాల కార్యదర్శి రోనాల్ రోస్

**వైరా, జూన్ 23(మనం న్యూస్) :** మండలంలోని కెజీ సిరిపురం గ్రామానికి చెందిన అయినాల సైదులు, జానకి కూతురు సౌగంధి యశస్విని 2023 నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణురాలై ఎంబిబిఎస్‌లో సీటు సాధించింది. యశస్విని ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదివింది. ఇంటర్మీడియట్ తో పాటు నీట్ పరీక్షకు హాజరై ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల గురుకులాల కార్యదర్శి ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సౌగంధిని ప్రత్యేకంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. యశస్విని తండ్రి ఐనాల సైదులు ప్రస్తుతం బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం లో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ సంక్షేమ గురుకులాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు కావడం విశేషం.

## ఘనంగా మిర్యాల వెంకట రమణ గుప్తా జన్మదిన వేడుకలు

**మధిర,జూన్23(మనం న్యూస్):** మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్



చేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ,బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, మదార్ సాహెబ్, సందీప్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ,పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ, డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్ ,బోల్లెద్దు రాజేంద్ర, ₹కోట నాగరాజు, ప్రదీప్, మోదుగు బాబు, షన్ను, కరీముల్లా, నూరు మొహమ్మద్, మొహమ్మద్ రహీం, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పుల్లూరి బాబు, ఉట్ల రాంబాబు, దోర్నాల వీరస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం

**వైరా, జూన్ 23(మనం న్యూస్ ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవం జరుపుకున్న లయన్ చెరుకూరి శ్రీనివాసరావు అరుణ వైరా వారు పెండ్లి రోజు పురస్కరించుకొని గొల్లపూడి గ్రామపంచాయతీ లో ఉన్న వృద్ధాశ్రమం లొ , వృద్ధులకు శుక్రవారం అల్పాహారం అందించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ అధ్యక్షుడు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 103 కార్యక్రమాలు వివిధ వార్డుల్లో వివిధ గ్రామాల్లో పేద



ప్రజలకు అందించామని తెలిపారు. చెరుకూరి శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ కు అనేక సేవలు అందించారని తెలిపారు మీల్స్ ఆన్ వీల్స్ 103వ రోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది అని శ్రీనివాసరావు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమం లొ రాయపూడి నారాయణరావు గొల్లపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ పసుపులేటి మోహన్ రావు వృద్ధాశ్రమం నిర్వహికులు విజయ కుమారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లాభాల బాటలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

**ఖమ్మం, జూన్ 22 (మనం బ్యూరో) :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 123వ మహాజనసభ బ్యాంకు అధ్యక్షులు కూరాకుల నాగభూషయ్య అధ్యక్షతన ఖమ్మం నందు గల హెూటల్ 'ఎస్' పార్క్‌లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి అట్లూరి వీరబాబు 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాలకవర్గ సభ్యులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, సిబ్బంది సహకారంతో బ్యాంకు సుమారు రూ.20.00 కోట్లు లాభాన్ని ఆర్జించినట్లు తెలిపారు. బైలా నిబంధనల ప్రకారము



స్టాట్యుటరీ ప్రొవిజన్స్ పోను నికర లాభం రూ.1.64 కోట్లు ఆర్జించినదని తెలిపారు. ఈ మహాజనసభ యందు 2022-23 ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదికను ఆమోదించుటకు, 2022-23 ఆర్థిక సంవత్సరం ఆర్.బి.ఐ వారి ఆమోదముతో నియమింపబడిన స్టాట్యుటరీ ఆడిటర్స్ అయిన మెస్సర్స్ రామనాధం రావు చార్టర్డ్ అకౌంటెంట్ వారిచే ఆడిట్ చేయబడిన జమా ఖర్చులు, బ్యాలెన్స్ షీటు, లాభనష్టముల ఖాతాలను ఆమోదించుటకు, 2022-23 సంవత్సరం వచ్చిన లాభమును బ్యాంకు బైలా నెం.19 ప్రకారం కేటాయింపులు చేయుటకు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ బహుళ సేవల కేంద్రము (ప్యాక్స్ యాజ్ మల్టీ సర్వీస్ సెంటర్స్) స్కీమ్ ను మరో మూడేళ్ల వరకు పొడిగించిన విషయమును తెలియచేస్తూ తీర్మానించారు. బ్యాంకు పరిధిలోని సంఘములు విరివిగా ఈ స్కీమ్ను వినియోగించుకొనుటకు, సంఘాలు కామన్ సర్వీస్ సెంటర్లో సేవలు అందించుటకు పరివర్తన, అగ్రికల్చర్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.44 ప్రకారము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల ఉద్యోగుల ఏకరీతి మానవ వనరుల పాలసీ ప్రకారము సంఘ ఉద్యోగులకు జీతభత్యములు చెల్లించుటకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - అగ్రికల్చర్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ జీ.ఓ.నెం.649 ప్రకారము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల ప్రెసిడెంట్లకు గౌరవ వేతనము చెల్లించుట సదరు విషయములను ప్రవేశపెట్టగా, మహాజనసభ అన్ని విషయములను ఏకగ్రీవముగా ఆమోదించింది. ఈ కార్యక్రమము నందు బ్యాంకు ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు, బ్యాంకు పాలకవర్గ సభ్యులు, డి.సి.ఎమ్.ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్స్ రాయల వెంకటశేషగిరి రావు, శ్రీ కొత్వాల శ్రీనివాసరావు , ఖమ్మం డి.సి.ఓ ఎ.విజయకుమారి, భద్రాద్రికొత్తగూడెం డి.సి.ఓ ఎన్.వెంకటేశ్వర్లు , సహకార సంఘ అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్కని పరామర్శించిన మాజీమంత్రి సంభాని

**సత్తుపల్లి జూన్ 23(మనం న్యూస్):** పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇటీవల వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురైన కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్ ని సూర్యాపేట జిల్లా ఉప్పలపాడ్ గ్రామంలో మాజీమంత్రి, టీపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కలుసుకొని పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులు గురించి వాకబుచేసి సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శుక్రవారంతో వందవ రోజుకి చేరుకోవడంతో శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సి డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణు, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెలికాని రాజబాబు, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, తల్లాడ మండల కాంగ్రెస్



అధ్యక్షుడు కాపా సుధాకర్, నియోజకవర్గ ఎస్‌టి సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, పెనుబల్లి మండల ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య,దగ్గుల నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, ఇజ్జగాని మధు, లక్ష్మారెడ్డి, పోతురాజు నరేంద్ర, చలపతి రెడ్డి, కేవీ నాయుడు, సర్పంచ్ ప్రేమలత బుచ్చాలు, జిల్లా నాయకులు హఫీజ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, సూర్యనారాయణ రెడ్డి, రాంబాబు, సైదులు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కుసుమాన్ని ఆదుకుందాం

**ఎర్రుపాలెం,జూన్23(మనం న్యూస్):**మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం గ్రామానికి చెందిన మోదుగు సాధన చిన్న తనంలో నే తల్లిని కోల్పోయి,కడు పేదరికంలో విద్యను కొనసాగిస్తూ ఇంటర్ లో 947 మార్కులు సాధించడమే కాకుండా, జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్(మెడిసిన్) ప్రవేశ పరీక్ష లో అర్హత సాధించింది. ఎంసెట్ లో మెడిసిన్ విభాగంలో 3,506 ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటుంది. చిన్న తనం నుండి తాత, నాయనమ్మలే ఆమె ఆలనాపాలన చూసుకుంటున్నారు. వారికి సెంటు భూమి లేకపోయినప్పటికీ, కూలీ పనిచేసుకుంటూ సాధనను చదివిస్తున్నారు. సాధన సోదరి సంధ్య కూడా పదవ తరగతిలో 9.8 గ్రేడ్ సాధించింది. అయితే కుటుంబ



ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ఆమె ఉన్నత విద్యకు దూరం అయింది. సాధన ఎర్రుపాలెం లోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఖమ్మంలోని గురుకుల విద్యాలయంలో ఇంటర్ చదివింది. తాను మెడిసిన్ పూర్తి చేసి, న్యూరాలజిస్ట్ అయి, తన లాంటి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు, తన చదువుకు ప్రభుత్వం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు. సాధన వంటి మంచి ప్రతిభ కల్గిన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని జేవివి ప్రతినిధి యం.రాం ప్రదీప్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ట్యాబులు పంపిణీ



**కరకగూడెం జూన్ 23(మనం న్యూస్):** మండల పరిదిలోని ఉన్న 22 మండల పరిషత్ ప్రాథమిక ఎా ం శా ల ల ప్రధానోపాధ్యాయులకు కరకగూడెం మండల నోడల్ అధికారిని గడ్డం.మంజుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారంగా పినపాక మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్ అర్ సి) అందరికీ ట్యాబులు పంపిణీ చేస్తున్నామని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు జయ బాబు ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి లక్షన్నర విరాళం



**భద్రాచలం ,జూన్ 23 (మనం న్యూస్ ) :** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మంది రానికి లక్షన్నర విరాళం అందినది. హైదరా బాదులో నివాసం ఉంటున్న పెద్దిరెడ్డి బాల నాగేందర్ రావు,ప్రేమ కుమారి దంపతులు, మరియు వారి కుమారుడు కోడలు పెద్దిరెడ్డి విశ్వనాధ్, సింధు (యూఎస్ ఏ) పులిజాల శోభారాణి కలిసి బాబా వారికి నూతనంగా చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనం మకర తోరణం (బంగారు పూతతో ) నకు లక్షన్నర విరాళంను అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తికి అందించారు. వీరితో పాటు సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.విరాళం అందించిన దాతలను శాలువాలతో సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందించారు. అర్చకులు దాతలును ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ



**కరకగూడెం, జూన్ 23 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద ప్రధాన రహదారిపై కరకగూడెం ఎస్ ఐ రాజా రామ్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అపరిచితుల పట్ల అప్రమంతంగా ఉండాలని వ్యక్తిగత సమాచారం ఎవరితో పంచుకోవద్దని ఆయన తెలిపారు. మొబైల్లో వచ్చే కాల్స్ మెసేజ్లకు రిప్లై ఇవ్వవద్దని ఆయన కోరారు. సైబర్ నేరగాండ్ల నుండి వచ్చే రాంగ్ నెంబర్స్ యాప్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దని మీ మొబైల్లో ఉన్న సమాచారం ఎవరికి అందించొద్దని మీ బ్యాంక్ అకౌంట్ నెంబర్లు పేటీఎం నెంబర్లు గోప్యంగా ఉంచాలని బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పిన సమాచారం అందించోద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 24 (మనం ప్రతినిధి) :** కల్తీకల్లు అమ్మి నలుగురి చావుకు కారణం అయిన కంభంపాటి రామయ్యకు 2 సంవత్సరాల జైలు, జరిమానా విధిస్తూ కొత్తగూడెం అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఆడెపు నీరజ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లాపురం గ్రామ వాస్తవ్యుడు పూసల రవికుమార్ బానోతు వీర్య మరియు 13 మంది 2013 జనవరి 30న మధ్యాహ్నం మంట బాలు తండా శివారు ఎల్లాపురం గ్రామస్తుడైన కంభంపాటి రామయ్య కల్లు కొట్టు వద్ద మధ్యాహ్నం ఈత కల్లు త్రాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి వాంతులు విరోచనాలు చేసుకొని ఉండగా, చికిత్స నిమిత్తము తీసుకెళ్లి చికిత్స చేయించి, మెరుగైన వైద్యం గురించి ఖమ్మంలోని మమత హాస్పిటల్ లో చికిత్స నిమిత్తము జాయిన్ చేశారు. తెల్లవారి కల్తీ స్వామి చనిపోయారని 2013 ఫిబ్రవరి 1న కొమరారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ పి మల్లయ్య ప్రథమ సమాచార రిపోర్టు నమోదు చేసుకున్నారు. మిగతావారు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ 2013 ఫిబ్రవరి 9న భానోతు లింబ్రా 2013 ఫిబ్రవరి 10వ తేదీన బానోతు భిక్షా లు చనిపోయారు.(మొత్తం నల్గురు చనిపోయారు )అప్పటి గుండాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ ఈశ్వరయ్య దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీర్ దాఖలు చేశాడు. కోర్టులో 34 మంది సాక్షులను విచారించారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం హరి గోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి రామారావు లు సహకరించారు.

## తెలంగాణ సాధించింది ఒకరు.. భోగాల అనుభవించేది మరొకరు

### ఎల్లన్న వర్ధంతి సభలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నేత పోటు రంగారావు విమర్శ



**ఇల్లందు జూన్ 23 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లన్న 27వ వర్ధంతి సభ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వస్తే ప్రజాస్వామ్యం ఉంటుందని కొట్లాడి తెచ్చుకుంటే తెలంగాణను కేసిఆర్ జాగీర్ లా మార్చుకొని ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొడుతున్నాడని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు సీఎం కేసీఆర్ వ్యవహార శైలి పై మండిపడ్డారు. ఎల్లన్న వర్ధంతి సభ ప్రారంభానికి ముందు స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కార్యకర్తలు ఎల్లన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభ ప్రారంభానికి ముందు అమరవీరుల సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసింది ఒకరైతే భోగాలు మరొకరు అనుభవిస్తున్నారని ఆనాడు తెలంగాణ వ్యతిరేకులుగా ఉండి నేను తెలంగాణ మంత్రులై అధికారం చలాయిస్తూ తెలంగాణ సంపాదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రజల సమస్యలు వినడానికి కూడా టైం కేటాయించకుండా ఎవరికి దొరకకుండా మాట్లాడడానికి అపాయింట్మెంట్ ఇవ్వకుండా ఉండే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. ఆత్మగౌరవ తెలంగాణ కోసం నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇక దేశంలో మోడీ భారత దేశం లో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఉడిగం చేస్తు ఆర్థిక విధానాలను కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చుతూ పట్టా పగలే బ్యాంకులను లూటీ చేసే దొంగలకు గొడుగు పడుతున్నాడని అన్నారు. గుజరాత్ లో జరిగిన నరమేధపు రక్తపు మడుగులో నుండి దేశానికి ప్రధానమంత్రి అయి అదే వారసత్వాన్ని నేడు మణిపూర్ లో తెగల మధ్య నరమేధాన్ని సృష్టిస్తున్నాడని అన్నారు. మాట్లాడేవాళ్లు ప్రశ్నించే వాళ్ళ ఈ దేశంలో జైళ్ళపాలు చేస్తున్నాడు. ఈ దేశంలో 75 సంవత్సరాల కాలంలో ఏనాడు లేని విధంగా ఒక తెలమీద మరో తెగ దాడులను ప్రోత్సహిస్తూ నరమేధం సృష్టిస్తూ ఫాసిజం విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు ఏ మతమైనా ఏ జాతైనా ఒకరి మీద ఒకరు ప్రేమ తత్వాన్ని కలిగి ఉండాలి అంటే ఈ దేశంలో సోషలిస్టు విధానాల మూలంగానే సాధ్యమని సోషలిస్ట్ రాజ్యం సాధించే లక్ష్యసాధనలో ఎల్లన్న తో పాటు అనేకమంది విప్లవాన్ని కోరుకొని తమ రక్తాన్ని చిందించారని ఆ అమరవీరుల ఆశయాలను సాధించేందుకు విప్లవకారులు దీక్షబూని విప్లవ క్రమశిక్షణను పాటిస్తూ ప్రజా పోరాటాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు ఎల్లన్న జీవిత సహచరి చంద్ర అరుణ అధ్యక్షత వహించగా ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, కెచ్చల రంగారెడ్డి, సాయం చిన్న చంద్రన్నలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, మహబూబాద్ జిల్లా నాయకులు జగ్గన్న, ప్రజాపండా ఇల్లందు డివిజన్ కార్యదర్శి నాయిని రాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఆర్ఎస్సి బోస్ యాకూబ్ షావలి, ముద్దా బిక్షం జాటోత్ కృష్ణ, ఈసం శంకర్ పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పాల్గొన్నారు.





## పేదల కోసం అసువులు బాసిన విప్లవ యోధుడు చంద్ర కృష్ణమూర్తి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు



**ఇల్లందు, జూన్ 23 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్ ఇల్లందు పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న )27వ వర్ధంతి సభ. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ దళపతి చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న).1996 జూన్ 23 న ఉమ్మడి వరంగల్ జిల్లా పాకాల కొత్తగూడ మండలం లడాయి గడ్డ వద్ద జరిగిన పోలీస్ కాల్పులలో ఎల్లన్న అమరత్వం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. కా,,ఎల్లన్న భూమి, భుక్తి,విముక్తికై, అవకాశవాద రివిజనిజాన్ని, మితవాద,అతివాద పంథాని తీవ్రంగా వ్యతిరేకించి, ప్రతిఘటన పోరాట పంథాలో కొనసాగుతూ తన ప్రాణాలను అర్పించారని అన్నారు. కా,,ఎల్లన్న ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులపై జరుగుతున్న దోపిడీ, పీడనలపై, గిరిజన ప్రజలని చైతన్యం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప విప్లవ కారుడని అన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో లక్షలాది ఎకరాల పోడు భూమిని నరికించి పేదలకి పంచిపెట్టిన పోరాట యోధుడని కొనియాడారు. నమ్మిన విప్లవ రాజకీయాల కోసం ప్రతిఘటన పోరాటంలో తన ప్రాణాన్నే తృణ ప్రాయంగా అర్పించాడని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అవసరాల రీత్యా ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసి పార్టీ విస్తరణకు విశేషంగా కృషి చేశాడని పేర్కొన్నారు. నేడు విప్లవ విచ్ఛిన్నకులు కొందరు పార్టీని చీల్చి,విప్లవ పంథాను వదిలేసి, రివిజనిస్ట్,పార్లమెంట్ పంథానే సరైన మార్గమని చెప్పేవాళ్లు ఎల్లన్నకు వారసులు ఎలా అవుతారని అయిన ప్రశ్నించారు. కామ్రేడ్ ఎల్లన్న ఆశయాల సాధనకై ప్రతిఘటన పోరాటంలో పనిచేసినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని .ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, నాయకులు ఎం.యాకన్న,గౌని నాగేశ్వరరావు, కందగట్ల సురేందర్,డి. ప్రసాద్,వై ప్రకాష్, బట్టు ప్రసాద్,తోడేటి నాగేశ్వరరావు,వీరమల్ల ఉమ,పొడుగు నరసింహారావు, ఇందూరిసాగర్,చింతా నరసింహారావు,పూనం రంగన్న,అటికం శేఖర్, చింత ఉదయ్, బొగ్గారపు వెంకన్న, సూర్ణపాక నాగేశ్వరరావు,ఎట్టి నరసింహారావు,కల్తి వెంకటేశ్వర్లు, అంజన్న,ఇరుప రాజేష్, సర్పంచులు బానోతు సంతు,వాంకుడోత్ శ్రీను,మోకాళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.